ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 08 మే , 2026 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు

# నిర్లక్ష్యం నీడన సాగర్ నిర్మాత

## మసకబారుతున్న నెహ్రూ స్మృతులు!

## పర్యాటక కేంద్రంలో పాడుబడ్డ ప్రదేశంగా నెహ్రూ పార్క్

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేవలం ఆనకట్ట కాదు..ఇది ఆధునిక భారతదేశపు దేవాలయం అని అభివర్ణించి,ఈప్రాంత భవిష్యత్తుకు పునాది వేసిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్మృతులు నేడు సాగర్ తీరంలో కనుమరుగవుతున్నాయి. నాగార్జునసాగర్ నిర్మాణంతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నెహ్రూ గుర్తుగా నిర్మించిన నెహ్రూ పార్క్ ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకుంది.

**కళావిహీనంగా పార్కు.. వెక్కిరిస్తున్న పిచ్చిమొక్కలు...**

ఒకప్పుడు చిన్నారుల కేరింతలతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో కళకళలాడిన ఈ పార్కు,నేడు అడవిని తలపిస్తోంది. పార్కు అంతటా పిచ్చిమొక్కలు బారుతీరి, కనీసం నడవడానికి కూడా వీలులేని విధంగా తయారైంది. పార్కు మధ్యలో ఉన్న నెహ్రూ విగ్రహం పరిసరాలు ముళ్లపొదలతో నిండిపోయి, ఆయన విగ్రహం వెలవెలబోతోంది. నెహ్రూకు ఎంతో ఇష్టమైన చిన్నారులు ఆడుకోవాల్సిన ఈ ప్రదేశం, నేడు పాములకు, పురుగులకు నిలయంగా మారింది.

**సాగర్‌తో విడదీయలేని అనుబంధం**

1955 డిసెంబర్ 10న ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటి నుండి నెహ్రూకు ఈ ప్రాంతంపై ప్రత్యేక అభిమానం ఉండేది.ఇక్కడి విద్యార్థులు పంపిన జన్మదిన శుభాకాంక్షలకు స్పందిస్తూ ఆయన స్వయంగా రాసిన లేఖ ఇప్పటికీ స్థానిక కళాశాలలో భద్రంగా ఉంది. అటువంటి మహనీయుని పేరున ఉన్న పార్కు ఇంతలా నిర్లక్ష్యానికి గురవ్వడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోని పాలకులు,అధికారులు ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం రోజున ఆడంబరంగా వేడుకలు నిర్వహించే నాయకులు, అధికారులు.. ఏడాది పొడవునా ఈ పార్కు నిర్వహణను మాత్రం గాలికి వదిలేశారు. పార్కులోని మౌలిక వసతులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పర్యాటక కేంద్రంగా విరాజిల్లాల్సిన



ఈ ప్రాంతం, ఎవరూ పట్టించుకోక పోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని పర్యాటకులు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, పిచ్చిమొక్కలను తొలగించి పార్కును పునరుద్ధరించాలని పర్యాటకులు,సాగర్ వాసులు కోరుతున్నారు.

# క్షణికావేశంతో లోనై నేరాలకు పాల్పడినా జైలు శిక్షలు తప్పదు

## సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నర్సింహ్మా

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా బుధవారం రాత్రి జరిగిన మహిళ హత్య ఘటనపై జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా స్పందించింది. గురువారం జిల్లా ఎస్పి కె.నర్సింహా సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంఘటన జరిగిన ప్రాంతంలోని దుకాణదారులను ఎస్పి స్వయంగా ఆరా తీశారు. ఘటనకు ముందు, తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాలను తెలుసుకున్నారు. అక్కడి సిసి కెమెరా దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వివరాలు, బాధితురాలి కుటుంబ సభ్యుల సమాచారం వంటి అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కేసులో నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే రిమాండ్‌కు తరలించేలా చర్యలు చేపట్టాలని అదేశించారు. దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, పక్కా ఆధారాలతో నేరాభియోగ పత్రాలు కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి కె.నర్సింహా మాట్లాడుతూ వ్యక్తిగత వివాదాలు, కుటుంబ సమస్యలు లేదా ఇతర కారణాలతో క్షణికావేశాలకు లోనై నేరాలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. చిన్న, చిన్న విభేదాలను పెద్ద సమస్యలుగా మార్చకుండా పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై పోలీస్ శాఖ ఎలాంటి ఉపేక్ష చూపదని స్పష్టం చేశారు. ప్రస్తుతం చట్టాలు మరింత బలోపేతం చేయబడ్డాయని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వేగవంతమైన దర్యాప్తు నిర్వహిస్తున్నామని తెలి



పారు. మహిళ హత్య ఘటనకు సంబంధించిన ప్రతి కోణాన్ని పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగుతోందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరని, ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఘటన అనంతరం ప్రాంతంలో పోలీసులు అప్రమత్తంగా పహార నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావం కల్పిస్తున్నారు. ఆయన వెంట కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, పట్టణ ఇన్స్‌పెక్టర్ శివశంకర్, ఎస్ఐ సుధీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మానవతా ధృక్పదం అలవాటు చేసుకోవాలి : జిల్లా ఎస్పి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మానవతా ధృక్పదం అలవాటు చేసుకోవాలని, సంఘటనలు, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని జిల్లా ఎస్పి కె. నరసింహ సూచించారు. నూతనంగా నియమితులైన డిప్యూటి తహశీల్దార్లకు పోలీసు అంశాలపై శిక్షణలో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి వారికి సలహాలు, సూచనలు తెలిపారు. వారం రోజులపాటు పోలీసు అంశాలపై, చట్టాలపై, పోలీసులతో కలిసి పని చేయడంపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విధుల నిర్వహణపై పట్టు సాధించాలని కోరారు. చట్టాన్ని, నిబంధనలను అమలు చేయడంలో నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. బాధితుల పక్షాన పని చేయాలని తెలిపారు. తప్పులను, మోసాలను ఉపేక్షించకూడదని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు తహశీల్దార్లకు ఉంటాయి వీటిని అమలు చేయడంలో నైపుణ్యం సాధించాలన్నారు. సమస్యలు సృష్టించే వ్యక్తులను మళ్ళీ నేరాలకు పాల్పడతారనే అనుమానం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయడం, 144 సెక్షన్ అమలు చేయడం లాంటి జ్యూడిషియల్ అధికారాలు ఉంటాయని చెప్పారు. వీటిని పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. భూ చట్టాలు, భూమి బదలాయింపు అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భూతగాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజాజీవనాలకు ఆటంకం కలిగే విషయాల్లో సమన్వయంతో పనిచేయాలని పోలీసులతో భాగస్వామ్యంగా ఉండాలని సూచించారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎసిబి దాడులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంపై గురువారం ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ జగదీశ్చంద్ర నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్ఐలతో కలిసి ఉదయం ఒక్కసారిగా కార్యాలయంలోకి వచ్చి సిబ్బంది నుంచి సెల్‌ఫోన్‌లు, ఫైల్స్ తీసుకోని మున్సిపల్ కార్యాలయ గేటుకు తాళాలు వేసి రికార్డులను పరిశీలిస్తున్నారు. ఏసీబీ అధికారుల రాకతో మిర్యాలగూడ మున్సిపాలిటి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో పలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనే సమాచారం అందడంతోపాటు పలు పనులు చేయకుండానే నిధులు డ్రా చేసినట్లుగా ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు సోదాలు చేపడుతున్నట్లు సమాచారం. ఈ సోదాలు అర్ధరాత్రి వరకు కొనసాగే అవకాశం ఉందని సమాచారం.



# హైడ్రాను ప్రజలంతా కోరుకుంటున్నారు



వివరాలు మెయిన్‌లో

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

మిగతా రాష్ట్రాల వారు ఇలాంటి వ్యవస్థ ఉండాలను కుంటున్నారు

## నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దుకు ఐక్య పోరాటాలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో మేడే సందర్భంగా గ్రామశాఖ కార్యదర్శి మేకల కనకరావు అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్, పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, నాయకులు కామళ్ల శ్రీను, మాశెట్టి అంజయ్య, గండు నగేష్, పర్వతాలు, చింతమళ్ల అంజయ్య, నరేష్, మంగమ్మ, సువార్త, కోటయ్య, బిక్షం, శ్రీహరి, సూర్యం పాల్గొన్నారు.

## ధరలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ ధరను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కమిటి సభ్యులు కేశగాని భద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ ధరలను పెంచడం ప్రభుత్వానికి సమంజసం కాదని తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. వాణిజ్య గ్యాస్ ధర పెంచడం మూలంగా రోడ్డు పక్కన జీవనం పొందుతున్న తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్స్, హోటల్స్, టీ స్టాల్ నడుపుకునే వారి జీవితాలు కష్టంగా మారాయన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మెరుగైన వైద్యం అందించాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు లింగాల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఉమామహేశ్వరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలు, రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా నేషనల్ హెల్త్ మిషన్ నిధుల వినియోగం, మందుల నిల్వకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది రవీందర్, నసీమా పాల్గొన్నారు.

## సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దళిత ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, కౌన్సిలర్ నాగుల వాసు, జిల్లా యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, రెబల్ పాల్గొన్నారు.



## స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/కోదాడ:** స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అర్బన్ జనగణన చార్జ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ ఎ.రమాదేవి అన్నారు. 2027 జనగణన కార్యక్రమం, క్షేత్రస్థాయి, గణన బ్లాక్‌ల పరిశీలన కార్యక్రమంలో భాగంగా నయానగర్, మున్సిపాలిటీ కార్యాలయం, జ్యోతి అపార్ట్‌మెంట్ ప్రాంతంలో 15, 16 వార్డులలో 53,54, 55,56,57,58 గణన బ్లాక్‌ల క్షేత్ర సందర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వీయ జనగణన నమోదు ప్రక్రియ ఈనెల 10లోగా వైబ్‌సైట్‌లో https:///se. census.govt. in ని సందర్శించి చరవాణుల, కంప్యూటర్ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని, మే 11 నుంచి జూన్ 9 తేదీ వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ధృవీకరణ చేస్తారని తెలిపారు. ఒక కుటుంబానికి ఒకే చరవాణి సంఖ్య వినియోగించాలని, సరైన వివరాలు నమోదు చేసి సహకరించాలని కోరారు. అనంతరం జనగణన టీమ్ ముందస్తు అవగాహన కోసం, క్షేత్రస్థాయి బ్లాక్‌లను సందర్శించడం జరిగింది. 12 సూపర్వైజర్లు ఎల్.దేవరాజు, ఎన్యుమరేటర్లు బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు, సరిత, పద్మావతి, షబాన, మంగ, మున్సిపల్ మేనేజర్ రాబిన్, వార్డు ఆఫీసర్లు శివకుమార్, వసంతకుమార్, సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన



**ప్రజాపక్షం/పాలకవీడు:** ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధిహామీ కూలీలు ఉదయం ఆరు గంటలకే పని స్థలానికి చేరుకోవాలని ఎంపిడివో లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని బెట్టగూడెంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న ఫీడర్ చానల్ పూడికల తీసే పనులను ఆమె పరిశీలించారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో జరుగుతున్న తవ్వకాలు, మట్టి పనులు, కాలువ విస్తరణ పనులను పరిశీలించి, పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, పనుల పురోగతిపై ప్రశ్నించారు. పనులు సమయానికి పూర్తి చేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని అన్నారు. ఫీడర్ చానల్ పనులు పూర్తయ్యాక గ్రామంలో చేపట్టబోయే పనులపై ప్రణాళికలు పెంపొందించుకుని కూలీలకు అనువుగా పనులు కేటాయించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కోటయ్య, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు 12న ఇంటర్వ్యూలు




**ప్రజాపక్షం/చండూరుః** 2025/26 సంవత్సరం ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద చండూరు మండలంకు చెందిన వారు ఓబి ఎంఎంఎస్ సైట్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 12వ తేదీ మంగళవారం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బంగారు యాదగిరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద ఎంఎంఎస్ సైట్‌లో దరఖాస్తు చేసకున్న ప్రతి ఒక్కరు వర్జినల్ సర్టిఫికెట్‌లతో వ్యక్తిగతంగా ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. 12న ఉదయం 11గంటల నుండి 2గంటల వరక ఇంటర్వ్యూ నిర్వహించే గ్రామాలు బంగారిగడ్డ ,గొల్లగూడెం , దోనిపాముల , జోగిగూడెం, శిర్దపల్లి, తుమ్మలపల్లి, పుల్లెంల ,ఇడికూడ, తాస్కానిగూడెం, కస్తాల , గుండ్రపల్లి, ఉడుతలపల్లి, నెర్మట గ్రామాలు ఉన్నాయి వీరికి ఎస్‌బిఐ , టిజిబి బ్యాంక్‌లు కేటాయించడం జరిగింది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించే గ్రామాలు బోడంగిపర్తి, కొండాపురం, చామలపల్లి వీరికి యూబిఐ బ్యాంక్ చండూరు ,టిజిబి బ్యాంక్ గట్టుప్పల , టిజిబి బ్యాంక్ నాంపల్లి వారు పాల్గొననున్నారని తెలిపారు.

## సప్లమెంటరీ విద్యార్థుల తరగతులను ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నడిగూడెం:** సప్లమెంటరీ విద్యార్థుల ప్రత్యేక తరగతులను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సులోచనరాణి మండల కేంద్రంలోని కెవిఎన్ ప్రభుత్వ కళాశాలను తనిఖీ చేసి పరిశీలించారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలని ఈనెల 13నుంచి నిర్వహించే ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలన్నారు. ఫెయిలైన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆమె తెలిపారు. ఫెయిలైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థుల నమోదు కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. డిఐఈవోగా నియామకమై తొలిసారిగా నడిగూడెం కళాశాలకు వచ్చిన సులోచన రాణిని ప్రిన్సిపాల్ విజయనాయక్, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్‌పాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్, ఉపేందర్, శ్రీనివాస్, వీరన్న, నాగరాజు, మదార్, రజిత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### నేడు ఎస్‌సి కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూ

**ప్రజాపక్షం/వేములపల్లి:** 2025/26 సంవత్సంర ఎస్‌సి సబ్ ప్లాన్ రుణాల కోసం ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జితేందర్ రెడ్డి తెలిపారు 12 గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభ్యర్థులు కులం ఆదాయం రేషన్ కార్డు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండల ఇన్చార్జీ వ్యవసాయ అధికారిగా పి.మల్లేశం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏఓగా పనిచేస్తున్న వి. చంద్రిక ప్రసూతి సెలవుపై వెళ్లారు. మునుగోడు టెక్నికల్ ఏఓ గా పనిచేస్తున్న మల్లేశం ఉన్నతాధికారుల ఆదేశాలతో గురువారం చండూరు ఇన్చార్జీ ఏఓగా బాధ్యతలు స్వీకరించి మండలంలోని పలు ఎరువుల ,విత్తన దుకాణాలను ఏఈఓ నాగార్జునతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మల్లేశం మాట్లాడుతూ నేటి నుండి చండూరు మండల రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వార అమలు అవుతున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలను రైతులకు అందించేలా కృషి చేస్తానన్నారు. ప్రతి ఎరు వు షాపు దుకాణాదారుడు అన్ని దస్త్రాలను కలిగి ఉండాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నేరేడుచర్లలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నదనే వంకతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చడంలేదన్నారు. వికలాంగులకు, వితంతువులకు ఇస్తున్న పెన్షన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలైన ఆ హామీని అటకెక్కించారని అన్నారు. 57 సంవత్సరాలు నిండిన అనేక మంది పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా మున్సిపాలిటి లో కేటాయించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఆయన వెంట చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్ పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు అవగాహన



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజులమల్కాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో 14 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల కిషోర బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. స్నేహ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యల నుండి బయటపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, బాలికలు పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** హైదరాబాద్‌లో ఈనెల 12న జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కోర్టు చౌరస్తాలో గోడపత్రికను తెలంగాణ జన సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కుంచం చంద్రకాంత్, ధరావత్ వీరేశ్ నాయక్, కార్యదర్శి సుధాకర్ గౌడ్‌లు మాట్లాడుతూ పోరాటాలతో, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ ప్రజలందరికి సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే జన సమితి లక్ష్యమన్నారు. ఈ ప్లీనరిలో నిర్దిష్టమైన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. నాయకులు బచ్చలికూరి గోపి, జువ్వాది సతీష్, మంగునాయక్, గోపి, లోకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా అమెరికా నడిబొడ్డున ఉన్న చికాగో నగరంలో కార్మికులు, శ్రామికులు విరోచితంగా పోరాటం చేసి, కొంతమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించి పోరాటం చేసిన ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నారని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కీతవారి గూడెం గ్రామంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, బోయిళ్ల అర్జున్, రావిరాల శ్రీనివాస్, బొల్లేపల్లి శ్రీనివాస్, జుట్టుకొండ కళమ్మ, సుందరి వీరరాఘవయ్య, యల్లావుల నారాయణ, జుట్టుకొండ మట్టయ్య పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/నకిరేకల్/(శాలిగౌరారం) :** మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఈనెల 11 నుండి 25 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ తెలిపారు.ఈక్యాంపులో విద్యార్థులకు డాన్స్,క్లాసికల్ డాన్స్, చెస్,క్విజ్, మ్యూజిక్, డ్రాయింగ్‌తో పాటు గణితంలో కూడా ప్రత్యేక శిక్షణతోపాటు క్యాంపుకు వచ్చే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఇవ్వబడుతుందన్నారు. కావున మండల పరిధిలో ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** 2025/26 సంవత్సరానికి ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం 184 మంది దరఖాస్తు చేసుకోగా,వారిలో 152 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి,ఒరిజినల్ ధ్రువపత్రాలను తనిఖీ చేసి పూర్తి వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు స్వాగతం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** బిఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కోదాడ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో గురువారం నకిరేకల్ బైపాస్ లోఆగారు. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి ఆయనను శాలువలతో సత్కరించారు.అనంతరం ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులను హరీష్‌రావుకు పేరుపేరునా పరిచయం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరాం పాల్గొన్నారు.



## బిఆర్‌ఎస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**మాజీ మంత్రి, శాసనసభపక్ష ఉపనేత హరీష్‌రావు**



**ప్రజాపక్షం/మునగాల:** బిఆర్‌ఎస్ పార్టీ శాసనసభ పక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ఘన స్వాగతం పలికారు. కోదాడలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరు కావడానికి వెళ్తున్న సందర్భంగా మండలంలోని మాధవరం గ్రామం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని పూలదండలు, నినాదాలతో ఆత్మీయంగా ఘన స్వాగతం పలికారు. బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి హరీష్‌రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హరీషరావు రాకతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. అనంతరం మునగాల మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. అనంతరం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

## మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేస్తున్నారు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మంత్రులు,అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని అదేవిధంగా తూకంలో మోసం చేస్తూ తమకిష్టమైన వారికే ముందుగా తూకం వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు. గురువారం నల్లగొండ నియోజకవర్గంలోని ఆర్జాల బావి,దండంపల్లి,ఎస్ ఎల్ బిసి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడితూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం ఎంత వస్తే అంత కొనుగోలు చేశారని, కానీ నేడు కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, అధికారులు..మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆరోపించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు అక్రమాలకు పాల్పడుతూ రైతుల నెత్తి మీద శఠగోపం పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం వీడకుంటే జిల్లా కలెక్టరేట్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, నారబోయిన బిక్షం తుమ్మల లింగస్వామి,బొజ్జ వెంకన్న, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్,పెరిక యాదయ్య పేర్ల అశోక్, దొడ్డి రమేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా వాసవి క్లబ్ సభ్యులు జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని వాసవి క్లబ్ గవర్నర్ సతీష్,ఐఈసీ మెంబర్ కోటగిరి రామకృష్ణ వారి సేవలను కొనియాడారు.వాసవి క్లబ్ కేసీజీఎఫ్ నల్లగొండ ప్రెసిడెంట్ మిట్టపల్లి వాత్సవ్ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం చెరువుగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో యాచకులు, పేదలకు అన్నదానం చేశారు. చెరువుగట్టు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బిస్కెట్లు అందజేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ హర్ష,డాక్టర్ ప్రశాంతి,డాక్టర్ మల్లిక,నేస్తం సొసైటీ అధ్యక్షుడు వెంకన్న,శ్రీను,రవి,యాదయ్య,క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్,వైస్ గవర్నర్ తాళ్లపల్లి రాము, కార్యదర్శి మురారిశెట్టి శంకర్, కోశాధికారి తాడిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో రంగు బెల్ట్ ప్రమోషన్ పరీక్ష విజయవంతం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పరీక్షలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అధికారులు అభినందిస్తూ, క్రమశిక్షణతో సాధన కొనసాగించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని 12వ బెటాలియన్ కమాండెంట్ కె. వీరయ్య ఆకాంక్షించారు. స్థానిక 12వ బెటాలియన్‌లో సోమవారం నిర్వహించిన టైక్వాండో రంగు బెల్ట్ ప్రమోషన్ పరీక్ష విజయవంతంగా జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. కష్టపడి సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ కె.నాగేశ్వర్ రావు, ఎన్.వెంకన్న, కె. మహేందర్, వి. సేవాలాల్, ఓసీ హెచ్‌క్యూ వి. చి. కోటయ్య, ఆర్‌ఎస్‌ఐ కె. వినోద్, ఆర్‌ఎస్‌ఐ (జేఏ) టి.బుచ్చిరాములు పాల్గొన్నారు. పరీక్షకు జాతీయ రిఫరీ, బ్లాక్ బెల్ట్ 4వ డాన్ మాస్టర్ ఎం.డి. యూనుస్ కమాల్ ముఖ్య పరీక్షాధికారిగా వ్యవహరించారు. కోచ్‌గా ఎం. శుశాంత్ సేవలందించగా, ఎం.డి. నసీరుద్దీన్, రణధీర్,లోకేష్ పరీక్షాధికారులుగా బాధ్యతలు నిర్వహించారు.




## ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డిఎస్‌పి కె.శివరాం రెడ్డివన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై ఈచలానాలు నమోదు చేసి,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ వెంట తీసుకురాని వారు అక్కడికక్కడే తెప్పించుకొని ధరించిన తర్వాతే ప్రయాణానికి అనుమతించారు.అతి వేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తాయని పోలీసులు హెచ్చరించారు. ఐఎస్‌ఐ మార్క్ కలిగిన నాణ్యమైన హెల్మెట్లు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కె.సతీష్, జె. సైదులు, బి.లచ్చిరెడ్డి, ఎన్. వెంకటనారాయణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్నాళ్ల చెత్తకు ఎట్టకేలకు మోక్షం



**ప్రజాపక్షం/హాలియా:** ఏళ్ల తరబడి పిచ్చి చెట్లతో నిండి ప్రజలకు ఇబ్బందిగా మారిన ఈప్రాంతాలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. హాలియాలోని గంగమ్మ గుడి, కస్తూర్బా గాంధీ విద్యాలయం, స్కిప్ కెనాల్, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ప్రాంతాలలో విచ్చలవిడిగా మురిసిన కంపచెట్లతో ఈప్రాంతాలన్నీ నిండిపోయి ఉన్నాయి. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ ఎమ్మెల్యే కుందూరు దూరు జై వీర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటన్నింటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. దీంతో వైస్ చైర్మన్ రాజా రమేష్ గురువారం జెసిబి తో ఆ ప్రాంతంలో నిండి ఉన్న కంప చెట్లను పూర్తిగా తొలగించి ప్రజలు నడిచేందుకు వీలుగా శుభ్రం చేశారు.ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు దీర్ఘకాలికంగా పెరిగిన చెట్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేసేందుకు తమవంతు కృషిచేసి పరిశుభ్రమైన మున్సిపాలిటీగా ఉంచడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## సహకార సంఘం బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మండలంలోని తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా పాదూరు సంజీవరెడ్డితోపాటు పాలకవర్గం వైస్ చైర్మన్ వీరపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. పీఏసీఎస్ పాలకవర్గాలు గత రెండు నెలల క్రితం రద్దు కాగా పాలకవర్గాలు దీనిపై కోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు పాత కార్యవర్గాలను యధావిధిగా కొనసాగించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు తడకమళ్ల పీఏసీఎస్ చైర్మన్‌గా పాదూరు సంజీవరెడ్డి తిరిగి పదవి బాధ్యతలను చేపట్టారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ వీరేపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జిల్లా నాగయ్య, బొమ్మకంటి సత్యం, వొలిశెట్టి భాస్కర్, గుండు కోటయ్య, కొండెబోయిన శ్రీనివాస్, మన్నెం కొండల్‌రెడ్డి, వస్కుల సూర్యం, మచ్చ సీతారాములమ్మ పదవీ భాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ పాదూరు సంజీవరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసి కేటాయించిన మిల్లులకు ఎగుమతి చేసి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.





## మజ్జిగ వితరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పట్టణ కేంద్రంలోని కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రానికి గురువారం భారత్ బైక్ బజార్ యజమాని ఎండి. లతీఫ్ మజ్జిగ వితరణ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవలకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయం అని అన్నారు. అనంతరం లతీఫ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఏరుకొండ రాము, కూర భానుచందర్, విప్పలపల్లి జితేందర్‌యాదవ్, బొడ్డుపల్లి మల్లిఖార్జున్, సురేందర్‌రెడ్డి, రవికుమార్, సైదులు, మాధవ్, శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సమ్మర్ క్యాంప్‌ను వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పాఠశాలలో నమోదైన ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఆధార్ గుర్తింపు తప్పనిసరిగా మారిందని అందుకు ప్రతి విద్యార్థికి ఆధార్ నమోదు చేసేందుకు ఆధార్ సమ్మర్ క్యాంప్ ద్వారా వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం సెలవులు ఉండటం వలన ఇంకనూ పాఠశాల విద్యార్థుల ఆధార్ నమోదు కానీ, తప్పులు సవరణ కాని ఉన్న యెడల విద్యార్థుల కోసం వారి వారి మండలాలలో ఉన్న మండల వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) నందు ప్రత్యేకంగా సమ్మ ర్ క్యాంప్స్ ఏర్పాటు చేసి ఆధార్ నమోదు చేస్తున్నట్లు వివరించారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** స్టేట్ బ్యాంక్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు ఎస్‌బిఐ, ఆర్సెటి డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణతో పాటు భోజన, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయన్నారు. 19 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండి 10వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ మహిళలు ఎస్‌బిఐ, ఆర్సెటి రాంనగర్, నల్లగొండ యందు ఈనెల 13వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9701009265ను సంప్రదించాలని కోరారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన చిత్తలూరి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి గురువారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు బాలాజీ నాయక్, నల్లెడ నరేష్ రెడ్డి, కుటుంబ సభ్యులు చిత్తలూరి ఉమేష్ గౌడ్, సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన జర్నలిస్టు మధు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిబద్ధత గల జర్నలిస్టు మధు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు, డిప్యూటీ సీఎం సీపీఆర్‌వో మారబోయిన మధుసూదన్ సంతాప సభకు ఆయన హాజరయ్యారు. మధు మరణం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆప్తుడిని కోల్పోవడం బాధగా ఉందని, మధుతో ఆత్మీయ సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. మధు కుటుంబానికి అండగా ఉంటానన్నారు. భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. మధు సంతాప సభకు మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డిలు హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవాభావాలు అలవరుచుకున్న మధు జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చాడన్నారు. అదేవిధంగా మాజీ ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్, డిప్యూటీ సీఎం ఓఎస్డీ సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ ఛైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు వింజం



శ్రీధర్, రాంబో శ్రీను, పెద్ద కోటి, చిన్న కోటి, సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, కస్తూరి ప్రభాకర్, మంగ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తమరావు మధు కుటుంబసభ్యులను పరామర్శించారు. సంఘం కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకటనర్సయ్య, జిల్లా సెక్రటరీ నేతి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందిరి వేణు, వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఈనెల 10న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో మోడీ బహిరంగ సభకు సంబంధించి పట్టణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. ఇది రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నరసింహ, జిల్లా నాయకులు ధనుంజయ గౌడ్, నిమ్మల లవన్ పాల్గొన్నారు.

# వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లను తెరచి 40 రోజులవుతున్నా రైతులు సెంటర్లకు ధాన్యాన్ని తెచ్చి 50 రోజులవుతున్నా కాంటాలు కాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే క్వాంటాలు పెట్టి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం సుమారు 50 రోజులవుతున్నా కాంటాలు పెట్టక వాతావరణ పరిస్థితులు అకాల వర్షాలు వస్తున్న సందర్భంగా ఆరుగాలం కష్టం చేసి పండించిన వడ్లను కొనే దిక్కులేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరితో



మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు అవకతవకల కారణంగా ఆలస్యమవుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి పది రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్ రెడ్డి, యాదగిరి రావు, వెకంటేశ్వర్లు, గోపి, సత్యం, శ్రీనివాస్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామానికి చెందిన కవిత డాకునాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇందరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం పెరిగిందని, నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరడం ఎంతో ఆనందం అని అన్నారు. అనంతరం రేకులగడ్డ గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించి కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎంఎల్ఏ బాలునాయక్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఏడుపుల రమాదేవి గోవింద్‌యాదవ్, జలంధర్‌గౌడ్, బద్యానాయక్, నరేందర్‌రెడ్డి, బిక్కు, వెంకటయ్య, హరికృష్ణ, మహాలక్ష్మయ్య పాల్గొన్నారు.



## జనగణనలో బిసిల కులగణన చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్రం చేపట్టే జనగణనలో బీసీల కులగణన చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గురువారం ఆయన ప్రధానమంత్రి మోడీకి బహిరంగ లేఖ రాశారు. ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోడీ హైద్రాబాద్ పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణలో బీసీ కులగణన చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, జనాభాలో సగానికి పైగా ఉన్న ఉన్న బీసీలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో 20శాతం కూడా దాటడం లేదని జనరల్ స్థానాలు అగ్రకులాలకు రిజర్వ అయ్యాయని, బీసీలు చట్టసభల్లో అడుగు పెట్టడం లేదని విచారం వ్యక్తం చేశారు. బీసీలకు కూడా అట్రాసిటి చట్టం వర్తింప చేయాలన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.26లక్షల ఆస్తినష్టం





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల మిర్యాలగూడలో భీభత్సం సృష్టించిన గాలివానకు పట్టణంలోని గాంధీనగర్‌లోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లులో భారీ ఆస్తినష్టం సంభవించింది. నష్టం విలువ సుమారు రూ.26లక్షలు ఉంటుందని అంచనా. రైస్ మిల్లులోని బాయిలర్ ప్లాంట్‌లోని పొగ గొట్టం చిమ్ని, ఎలిమినేటర్ రేకుల షెడ్డు పూర్తిగా దెబ్బతింది. బాయిలర్ ప్లాంట్‌లో వాటర్ పైపులైన్ పాక్షికంగా దెబ్బతింది. మిల్లు కాంపౌండ్ వాల్ కూలిపోయింది. ఈ మూడింటి నష్టం విలువ సుమారు రూ.26లక్షల వరకు ఉంటుందని మిల్లు యజమాని మాశెట్టి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు




**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** లారీ డ్రైవర్ అతివేగంగా నడపడంతో లారీ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు ప్రధాన రహదారి గల ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో లారీ డ్రైవర్ అతివేగంగా లారీని నడపడంతో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వీరిది మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఉపేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉపేందర్ వృత్తి రిత్య సుతారి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరోక వ్యక్తిని చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఉచిత పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో నేడు (శుక్రవారం) ఉచిత పశువైద్య శిభిరం జరగనుందని మండల పశువైద్యాధికారి వెంకన్న తెలిపారు. ఉదయం 7.30 గంటల నుండి పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో జరిగే పశువైద్య శిభిరానికి రైతులు ఎదకురాని, చూడి కట్టని, గర్భవాతం, మరి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిని తీసుకురావాలన్నారు.



## గుంజా రేణుకా నారాయణను అభినందించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరకొండ:** వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ జెడ్పిటిసి గుంజా రేణుకా నారాయణను ప్రభుత్వం నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గురువారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజా రేణుక నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజులాకర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు, వడ్డెర సంఘం నాయకులు రజనీకాంత్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పుట్టల పరశురాములు ఇటీవల మరణించడంతో మానవసేవే మాధవసేవ నినాదంతో ముందుకెళుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ గురువారం పరశురాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ. 5వేల ను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు రేణుక సోమేశ్వర్‌రెడ్డి, సుమతి బాల్‌రెడ్డి, ఫౌండేషన్ ఇంచార్జీ కోశాధికారి విక్రమ్‌రెడ్డి, మండల ఇంచార్జీ పరశురాములు, మదన్‌మోహన్, నరేష్, నరసింహ, స్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

## ఐటిఐలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ,ఏటిసి)లో వివిధ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై 14 సంవత్సరాల పైబడిన వారు అడ్మిషన్ కొరకు ఈనెల 14వ తేది నుండి జూన్ 08 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్‌సి మెమో, 4 నుండి 10వ తరగతి వరకు బోనోఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్, ఫోటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు రవీంద్రకుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# సరిహద్దుల్లో క్షుణ్ణంగా పోలీస్ తనిఖీలు

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల్లో పోలీసులు, రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. గురువారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య వారధిగా ఉన్న జాతీయ రహదారి 65పై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాపురం వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. వరి ధాన్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల రవాణా, మద్యం, ఇసుక, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా నిర్మూలించడంలో భాగంగా చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్‌పోస్టు వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టు నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సామాన్య



ప్రజానీకానికి సామాన్య ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఈ సరిహద్దు చెక్‌పోస్టు నందు పటిష్టమైన నిఘా ఉంచామని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని తెలంగాణకు వచ్చి అమ్మకుండా నిఘా ఉంచామని, ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, అనంతగిరి ఎస్‌ఐ నవీన్, ట్రాఫిక్ ఎస్‌ఐ అంజిరెడ్డి, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కురుమల ఆత్మగౌరవం నిలబెట్టిన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజం ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న ఈ విన్నపాన్ని, కురుమ కుల ఏకైక ఎమ్మెల్యేగా తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి, వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి , సంబంధిత మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక 'శనార్తులు' కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో కురుమ సమాజం తరపున తాను వినిపించిన గొంతుకకు ప్రభుత్వం గౌరవం ఇచ్చిందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన కొనియాడారు. కురుమల అభివృద్ధి, సంక్షేమం , ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం ఆ వర్గంలో కొత్త ఆశలను, నమ్మకాన్ని కల్పించిందన్నారు. అలాగే కురుమ సమాజానికి సేవ చేసే నాయకుడిని త్వరలోనే కార్పొరేషన్ చైర్మన్గా నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అన్ని కులాలను సమానంగా గౌరవిస్తూ, బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ధాన్యం నిల్వకు రెండు గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో వరి ధాన్యాన్ని నిల్వ చేసేందుకు 2 గోదాములను నిర్మించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని మండల వ్యాప్తంగా ఐకెపి పిఎసిఎస్ అన్ని ధాన్యం సేకరణ కేంద్రాలలోఎన్ని సమస్యలు ఎదురైనా అందరిని సమన్వయం చేస్తూ రైతులకు మేలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకమండలి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రైతు వారోత్సవాలు ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పర్సన్ ఇన్చార్జి చైర్మన్గా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ సమావేశం నిర్వహించి రైతుల పక్షాన నిలబడి మాట్లాడారు. చైర్మన్ పాలక వర్గాల సంచలన నిర్ణయాలతో జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా..10 గ్రామాల్లో రాష్ట్ర శాశ్వత షెడ్స్ నిర్మించడం జిల్లాలోనే




ప్రథమం అని డిసిసిబి ఫీల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి కొనియాడారు.రెండు సంవత్సరాల్లో 80 కోట్ల టర్నోవర్ చేసి శాఖ దినదినాభివృద్ధి సాగుతుందనీ జిల్లాలో నిలిచిందని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ పేర్కొన్నారు. బ్యాంకు ప్రగతి ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, రామసాని చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నల్ల కిష్టమ్మ, సిద్ధ గొని రాజ మల్లేష్ గౌడ్, గుర్రం నర్సిరెడ్డి, ఎడ్ల సహదేవ్ కౌన్సిలర్లు కొండమడుగు ఎల్ల స్వామి శ్రీరామ మంజుల లింగస్వామి ఉన్నారు.

## మిర్యాలగూడ ఆర్‌డిఒగా రమణారెడ్డి బాధ్యతలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఆర్డీవోగా ఎస్.రమణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ హోదాను తొలగిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న నారాయణ్‌అమిత్ శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్‌గా బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ భూసేకరణ ఆర్‌అండ్‌ఆర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఎఫ్ఏసీగా కొన్ని రోజులు వ్యవహరించారు. కాగా దేవరకొండ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డిని మిర్యాల




గూడకు ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను అధికారులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్‌లు చాంద్‌పాషా, ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జమాల్, అబ్బాస్, ఉమేరా, అఫ్రోజ్ ఉన్నారు.



## ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినటువంటి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అధికారులను కోరారు. మండల పరిధిలోని పెండ్లీపాకల బాబ్లతండా వద్ద ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తరుగు పేరిట బస్తాకు రెండు కేజీలు కట్ చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్నీ బ్యాగులు సరఫరా చేసి కొనుగోళ్ళు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని రవీంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాడి కౌశిక్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కరీంనగర్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లానాయక్ తీవ్రంగా ఖండించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ బేధాలు ఉండోచ్చని కాని దాడులు హింసాత్మక చర్యలు ఏమాత్రం సమర్ధనీయం కాదన్నారు. దేశంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇటువంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో బిఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్య అని మండిపడ్డారు. ప్రజా స్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## దశదినకర్మలో సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మున్సిపల్ కేంద్రంలో ఎస్‌టియు జిల్లా నాయకుడు దేవులపల్లి గణేష్ మామ ప్రముఖ వ్యాపారవేత తిరందాసు రామలింగం (జగన్నాథ ట్రేడర్స్) దశదినకర్మ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొని రామలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాలకు రామలింగం సుపరిచితుడని గృహ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సప్లై వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు టంగుటూరి రాములు, రొండి నరసింహలు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. రామన్నపేట పార్టీ కార్యాలయంలో కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం అధికారం చేతపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా అనేక ప్రజా సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకుపోయాయని అన్నారు.ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు బల్గురు అంజయ్య పాల్గొన్నారు.



## బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామానికి చెందిన గోపె నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం శ్రీ చైతన్య యూత్ సభ్యులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుమారుడు గోపె నరసింహా కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి తమ సహాయ సహకారం అన్ని విధాలుగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గోపె మహేష్, యూత్ అధ్యక్షులు గోపె కరుణాకర్, పెద్దలు గోపె స్వామి, గోపె బిక్షపతి, బసాని యాదగిరి, గోపె రవి పాల్గొన్నారు.

## చెట్టు మీదపడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో గురువారం చుక్క బిక్షం తండ్రి లింగయ్య (42) తన పొలంలో తాడిచెట్టుని కొడుతుండగా అదే చెట్టు అతని మీద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు అతన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్‌కు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. ఈ విషయంపై అడ్డగూడూరు పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## ఫారెస్ట్ జాబితా నుండి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో గతంలో నిర్మించిన ఇళ్లను ఫారెస్ట్ భూములుగా గుర్తించడం వల్ల కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు నిలిచిపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత భూములను ఫారెస్ట్ జాబితా నుండి తొలగించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దీనికి సహకరించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మల్కాపూర్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపుతున్నట్లు మల్కాపూర్ సర్పంచ్ సోన్నాయిల రఘు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలన

**ప్రజాపక్షం/బీబీనగర్** : మండలంలోని చిన్న రావుల పల్లి, మక్తా అనంతారం, రుద్రవెల్లి గ్రామాల్లో పిఎసిఎస్ సెంటర్లలో పేరుకుపోయిన ధాన్యం రాశులను సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే కాంటలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులను కోరారు. ఆయన వెంట సర్పంచులు జీలకపల్లి సరళ అశోక్ రెడ్డి ,ధర్నాబోయిన కిలేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ మంత్రి హరీష్ రావు**



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్న సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ లో మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం బాగా వదులుకుంటున్నాం ఎవరికీ ఇబ్బంది వేయలేదని గొప్పలే తప్ప రైతులకు తిప్పలే మిలిగాయని విమర్శించారు. ఉత్తమ కుమార్ రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడుతూ 44 డిగ్రీల ఎండలో రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ పిట్టల్లాగా రాలిపోతున్న కళ్ళు లేని కబోదిలా మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గీతా కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బీజేపీ, రైతన్న ఆధ్వర్యంలో తుక్కాపూర్ ఎక్స్ రోడ్, వద్ద నల్లగొండ రోడ్డుపై రైతులు మహాధర్నకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వహించాలంటూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ ప్రాంతం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి రైతులను పట్టించుకోకుండా పాపాన లేదు రైస్ మిల్లలతో ఎమ్మెల్యే కుమ్మక్కై రైతులను మోసం చేస్తూ వడ్లు క్వింటలుకు 3 కెజిలు కటింగ్ చేస్తూ తప్పుడు హామీలు ఇచ్చికుంటు ప్రజల మోసం చేస్తుండు తక్షణమే రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, నల్లమస సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డ్ మెంబర్స్, ఎల్లంకొండ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్** : క్రీడలు శరీరక మానసిక ఉల్లాసానిస్తాయని గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగా శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెస్ క్రీడను సర్పంచ్ ప్రారంభించారు. విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో రాణించాలని లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



## వందరోజుల పని దినాలు కల్పించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఉపాధి కూలీలకు వందరోజుల పని దినాలు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్దంగా పనులు చేయించాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న పనులను పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు. కూలీల హాజరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఏ బాల్నె అంజిరెడ్డి, వార్డు సభ్యులు దున్న లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను విజయవంతం చెయాలి

**ప్రజాపక్షం/భువనగిరి** : జాబ్ మేళాను విజయవంతం చెయ్యాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి పిలుపు ఇచ్చారు. భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్ లో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 1M to 1బిల్యాన్ జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకొవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాంగేళ్ళపల్లి రవి కుమార్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ఇల్యాస్, వాసు, సన్నీ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## సమర్ధవంతంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్** : ఈనెల 11 నుండి ప్రారంభమయ్యే జనాభా గణన ప్రక్రియ సమార్ధవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్యుమినేటర్లకు సూపర్వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా గణన డేటా సేకరణ విధానంలో మొబైల్ యాప్ వినియోగము ప్రజలకు అవగాహన కల్పించే పలు సూచనలు, సలహాలు చేశారు. సూపర్వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లో నిర్ణీత కాల వ్యవధిలో తప్పులు లేకుండా సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల ర్యాంకర్లకు అభినందనలు



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక మదర్ థెరిసా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను సాధించడంతోపాటు పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఎస్ఎస్‌సి ఫలితాలలో 576 మార్కులతో మండల స్థాయి మొదటి స్థానాన్ని సాధించిన ఎన్.ప్రసన్న, 569 మార్కులు సాధించిన పి విష్ణువర్ధన్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నత విద్యలో రాణించాలని ఉత్తమ భవిష్యత్తును ఏర్పరచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జెఎస్ మార్టిన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన తుర్కపల్లి మండలంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు నెలవారి జిల్లా రివ్యూ మీటింగ్ ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలని బిజెపి, బిఆర్ఎస్, అరాచకాలను తిప్పికొట్టాలని పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రెటరీ మౌనిక, మండల మహిళ అధ్యక్షురాలు తుమ్మల మమత, కాలే లత, పకీర్ సంగీత, జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల కవిత, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ శోభన్‌బాబుకు సన్మానం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శోభన్‌బాబును గురువారం మండల సర్పంచ్‌లు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడేది లేదని ప్రతి ఒక్కరు చట్ట ప్రకారం నడుచుకోవాలని లేని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు గూడెపు కుమార్, నరేష్, సుధాకర్, యాదయ్య, గణేష్, యాదయ్య పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జిల్లా నాయకులు



**ప్రజాపక్షం/రామన్నపేట** : తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మరియు పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా యాదాద్రి భువనగిరి జిల్లానాయకులు పూస బాలకిషన్, బంధారపు వెంకటేష్ (సింగర్) కలిశారు.